నేటి దినపత్రిక
18వ వసంతంలోకి..
సూర్య
ఎన్టీఆర్ - కృష్ణా
మంగళవారం 3 సెప్టెంబర్ 2024 పేజీలు 8



## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలు

విజయవాడ, మేజర్ న్యూస్ : స్థానిక 17వ డివిజన్‌లో జనసేన వ్యవస్థాపకులు, రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలు అంబరాన్నంటాయి. డివిజన్ అంతటా అంగరంగా వైభవంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలను అభిమానులు ఘనంగా నిర్వహించగా, పవన్ కళ్యాణ్ అభియానులైన కొప్పోలు శ్రీనివాస్ చౌదరి, వెన్న శివశంకర్ ఈ వేడుకలలో పాలుపంచుకున్నారు. కార్యక్ర మాల్లో భాగంగా పలు చోట్ల కేక్‌లు కట్ చేయడమే కాకుండా, పలు సేవా కార్యక్రమాలను కూడా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేరిట నిర్వహించారు. ఈ కార్యక్ర మాలను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అభిమానులు నిర్వహించగా మరెందరో అభిమానులు, ప్రజలు పాలుపంచుకున్నారు.



## ఆందోళన చెందాల్సిన.. అవసరం లేదు

## అందరికీ సాయం అందుతుంది

### కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకోవడమే మా మొదటి ప్రాధాన్యత : వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన సీఎం చంద్రబాబు

**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రయత్నాలు ఫలించాయి. విజయవాడకు పవర్ బోట్స్ చేరుకున్నాయి. ఈ విషయమై ఆదివారం కేంద్ర ప్రభుత్వంతో సీఎం మాట్లాడారు. ఈ క్రమంలోనే వివిధ రాష్ట్రాల నుంచి విజయవాడకు బోట్స్ చేరుకున్నాయి. వీటి ద్వారా సింగ్ నగర్ ముంపు ప్రాంతంలో ఆహారం పంపిణీ చేశారు. మరోవైపు ఇళ్లనుంచి బాధితులను బయటకు తెచ్చే పనులు వేగవంతమయ్యాయి. చంద్రబాబు నిరంతర సమీక్షలు, మానిటరింగ్తో అధికార యంత్రాంగం సహాయ చర్యలను ముమ్మరం చేసింది. పునరావాస కేంద్రాలకు వెళ్లే వాళ్లకు దుస్తులు కూడా ఇవ్వాలని ఆయన సూచించారు. మరోవైపు ప్రైవేట్ హోటల్స్, దుర్గగుడి, అక్షయపాత్రల ద్వారా ప్రభుత్వం ఆహారం సమకూర్చింది. నిరంతర పర్యవేక్షణతో అధికారులు ఆహారం సిద్ధం చేసి పంపిణీ చేపట్టారు. స్వయంగా చంద్రబాబు రంగంలోకి దిగి పరిస్థితులను పర్యవేక్షిస్తున్నారు.

**మరోసారి పర్యటించిన చంద్రబాబు :** ఈ క్రమంలోనే విజయవాడలోని వరద



## బాధ్యత గల ముఖ్యమంత్రి

- పనిమంతుడికి పరదాలు.. బారిగేట్లు అవసరం లేదు.
- ప్రజలకు మంచి చేయాలనే మనస్సు ఉంటే చాలు.
- విజయవాడ చేరుకున్న మంత్రులు...
- ఒక్కో మంత్రికి ఒక్కో బాధ్యత
- ఐఏఎస్ లకు ప్రత్యేక విధులు...ప్రజల నుంచి విరాళాలు
- స్వచ్ఛంధంగా ముందుకు వస్తున్న పారిశ్రామిక వేత్తలు
- 24 గంటలూ విధుల్లోనే ఉద్యోగులు, అధికారులు

7

## ముంపు ప్రాంతాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ

వివరాలు 2లో



## వరదకు ఎదురీది....

- వరద ప్రాంతాల్లో మంత్రి సవితమ్మ పర్యటన
- బోటులో వెళ్లి బాధితులను ఒడ్డుకు చేర్చిన మంత్రి
- నడుం లోతు నీటిలో బాధితులకు పరామర్శ
- అన్ని విధాలా ఆదుకుంటామంటూ భరోసా
- చంద్రబాబు స్ఫూర్తితో బాధితులకు అండగా ఉందామంటూ వైద్య సిబ్బందికి, అంగన్వాడీలకు మంత్రి సవిత సూచన



ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ : ఊళ్లకు ఊళ్లు మింగేసిన కృష్ణమ్మ ఉగ్రరూపంతో ఉప్పొంగుతోంది. గజ ఈతగాళ్ల సైతం కడలిలా ఎగిసి పడుతున్న కష్ణమ్మను చూసి నీరుగారిపోయారు. ఇవేవీ ఆమెను భయపట్టలేక పోయాయి. సీఎం చంద్రబాబు అప్పగించిన బాధ్యత... వరద ఉధృతిలో చిక్కుకున్న బాధితులను రక్షించాలనే ఆమె కర్తవ్యం ముందు ఉగ్ర కృష్ణమ్మ చిన్నబోయింది. కన్నీటి సంద్రంలో భవిష్యత్తు

మిగతా 7లో...



విజయవాడ ప్రజానీకానికి అండగా

## పోలీసు బాస్

విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ : నగరంలో భారీ వర్షాల కారణంగా ముంపుకు గురైన ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేర్చే సహాయక చర్యలను క్షేత్రస్థాయిలో రాష్ట్ర డిజిపి ద్వారకాతిరుమలరావు స్వయంగా పరిశీలించారు. ఎన్.టి.ఆర్.పోలీస్ కమీషనరేట్ పరిధిలో రాష్ట్ర డిజిపి ద్వారకాతిరుమలరావు వరద ఉధృతిని పర్యవేక్షిస్తూ ఎన్.డి.ఆర్.ఎఫ్., ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలు, ఫైర్, పోలీసు లా అండ్ ఆర్డర్ అధికారులు, సిబ్బందిని సమన్వయ పరుస్తూ, లోతట్టు ప్రాంతాలలో సహాయ కార్యక్రమాలు అందించే విధంగా, నీట మునిగిన ప్రాంతాల నుండి ప్రజలను రక్షించి

2లో

శ్రేణిలోనే అతి పెద్ద 5.6 అంగుళాల 'గ్రాండ్ వ్యూ టచ్ డిస్ ప్లే' ని సమీకృతం చేస్తున్న

# భారతదేశపు మొదటి ఇంటిలిజెంట్ క్రాస్ ఓవర్ యుటిలిటి వెహికిల్ ఎంజీ విండ్సర్




**విజయవాడ మేజర్ న్యూస్ :** తమ రాబోతున్న వాహనం, ఎంజి విండ్సర్–భారతదేశపు మొదటి ఇంటిలిజెంట్ క్రాస్ ఓవర్ యుటిలిటి వెహికిల్ (సీయూవీ) కోసం కొత్త టీజర్ ను విడుదల చేసిన జేఎస్ డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా. వీడియో వాహనం యొక్క ప్రభావితపరిచే 15.6 అంగుళాల 'గ్రాండ్ వ్యూ టచ్ డిస్ ప్లే' ని ప్రదర్శించింది, ఇది శ్రేణిలోనే కొత్త ప్రమాణాన్ని నెలకొల్పింది. విస్తారమైన స్క్రీన్ సైజ్ కారులో ఉన్న వారు శ్రమ లేకుండా ప్రయాణించడానికి, వినోదాన్ని నియంత్రించడానికి,, వాహనం సెట్టింగ్స్ ను సులభంగా సర్దుబాటు చేయడానికి అనుమతి ఇస్తుంది. వాహం కదలకండా ఒక చోట ఆగినప్పుడు వాహనాన్ని వినోదం, గేమింగ్, నేర్చుకోవడానికి వేదికగా వాహనాన్ని మార్చే ఇన్–కార్ అనుభవాన్ని పునర్నిర్వచించడానికి ఎండి విండ్సర్ లోని 5.6–అంగుళాల టచ్ స్క్రీన్ రూపొందించబడింది. 15.6 అంగుళాల 'గ్రాండ్ వ్యూ టచ్ డిస్ ప్లే' కేబిన్ పూర్తి అందాన్ని మెరుగుపరుస్తూనే విలాసాన్ని చేర్చింది. ప్రతి ప్రయాణాన్ని మరింత ఆనందకరంగా చేసింది. ఇది విండ్సర్ యొక్క ఆధునిక డిజైన్ ను పరిపూర్ణంగా పూరకం చేసింది, భారతదేశపు వినియోగదారులకు ప్రీమియమ్ నెస్, స్టైల్, సౌకర్యాల యొక్క ఆదర్శవంతమైన మిశ్రమాన్ని అందిస్తోంది. సరికొత్త విండ్సర్ నిర్మాణపరమైన అద్భుతంగా నిలిచిన, రాచరికపు వారసత్వానికి చిహ్నంగా నిలిచిన యుకేలోని దిగ్గజపు విండ్సర్ కోట ప్రేరేపణ పొందింది. దిగ్గజపు కోట ప్రదర్శించిన విధంగానే ద ఎంజి విండ్సర్ కూడా శ్రేష్టతకు సూక్ష్మమైన కళాపనితనం, నిబద్ధతలను ప్రదర్శించింది. ప్రపంచంలోనే ఎక్కువమంది నివసించే కోట వలే, ఎంజి విండ్సర్ కూడా వివరాలకు, శ్రద్ధ, ఖచ్చితత్వంతో రూపొందించబడింది, విండ్సర్ కోట ప్రతీకగా నిలిచిన అదే స్థాయి ప్రత్యేకత, విలాసాన్ని ప్రతిబింబిస్తోంది.

# రైతులను ఆదుకుంటాం.. ధైర్యంగా ఉండండి..

### పెడన ఎమ్మెల్యే కాగిత



**కృత్తివెన్ను సెప్టెంబర్ 2 మేజర్ న్యూస్ :** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరి పొలాలు నీటి మునిగిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై స్థానిక శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ సోమవారం మండలంలో పర్యటించారు. నీలిపూడి కొమ్మళపూడి, మునిపెడ తదితర గ్రామాలలో అధికారులతో కలిసి రైతులను పరామర్శించి పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి అని ఎక్కడ ఎవరు ఇబ్బందిపడిన చూస్తూ ఊరుకోమని ప్రతి ఒక్క రైతును ఆదుకుంటామని వారి ఆవేదనను అర్థం చేసుకుంటామని తెలిపారు. ప్రతి ఎకరాకు నష్టపరిహారం అందించే విధంగా కృషి చేస్తానన్నారు. స్థానిక వ్యవసాయ రెవెన్యూ అధికారులు వెంటనే అంచనాలను తయారు చేయాలని ప్రతి రైతును పరిగణలోకి తీసుకుని నష్టాన్ని అంచనా వేయాలని సూచించారు. రైతులు అధైర్య పడవలసిన అవసరం లేదని ప్రతి రైతును ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. వెంటనే మోటర్లు వేసి నీటిని బయటకు పంపించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్.జెన్నీ, డిప్యూటీ తాహసిల్దార్ శశి కుమార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ శివప్రసాద్ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఒడుగు తులసిరావు, ప్రధాన కార్యదర్శి పిన్నెంటి రత్తయ్య, నెక్కంటి భాస్కరరావు, జనసేన మండల కన్వీనర్ పాశం నాగమల్లేశ్వరరావు, కూనసాని శ్రీనివాసరావు,దాసరి మురళి, వలవల తాతాజీ, రామాంజనేయులు, యాదమ రెడ్డి కొండ, ముత్యాల రాధాకృష్ణ పుప్పాల సురేష్,, తెలుగుదేశం, జనసేన బిజెపి పార్టీల నాయకులు అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని ఆదర్శంగా తీసుకొని వరద బాధితులకు చేయూతనివ్వాలి



**ముఖ్యమంత్రి స్ఫూర్తితో వరద బాధితులను ఆదుకోవాలి**

**విపత్తుల సమయాల్లో ఉద్యోగులు, సంఘ నేతలకు సామాజిక చైతన్య అవసరం**

**పామర్రు సెప్టెంబర్ 2 మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను ఆదర్శంగా తీసుకొని వరద ప్రాంత బాధిత కుటుంబాలను ప్రతి ఒక్కరూ ఆదుకోవాలని ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు పేర్కొన్నారు. పామర్రు నియోజకవర్గ పరిధిలోని పమిడిముక్కల మండలం లంకపల్లి గ్రామంలో ఉన్న పునరావాస కేంద్రాన్ని సురేష్ బాబు సోమవారం సందర్శించి బాధితులకు దుప్పట్లు,పులిహోర ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ వరద ప్రభావిత ప్రాంతాలలో అధికారులు,ఉద్యోగులతో కలసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా ఏడుపదుల వయసులో కూడా అర్ధరాత్రి వరకు సహాయక చర్యల్లో పాల్గొనడం స్ఫూర్తిదాయకమన్నారు. బాధితులను కేవలం ప్రభుత్వాలే ఆదుకోవాలని ఎదురు చూడకుండా రాష్ట్రంలో స్వచ్ఛంద సంస్థలు,ఉద్యోగులు, ఉపాధ్యాయ సంఘాలు, ఇతర సామాజిక సంస్థలు వరద బాధితులకు చేయూతనిచ్చేలా సహాయక చర్యల్లో పాల్గొనాలని సురేష్ బాబు కోరారు. ప్రభుత్వ ఉద్యోగులకు తమ హక్కులతో పాటు విపత్తుల సమయంలో సామాజిక బాధ్యత కూడా ప్రధానమైన అంశంగా భావించి బాధితులను ఆదుకోవాలని అన్నారు. అందుకోసం ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వం చేపడుతున్న సహాయక చర్యల్లో పాల్గొనాలని కోరారు.విపత్తుల సమయాల్లో ఉద్యోగులు, సంఘ నేతలకు సామాజిక చైతన్యం అవసరమన్నారు.పునరావాస కేంద్రాల్లో బాధితులకు ఉద్యోగులు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు.ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం నాయకులు వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజా ప్రతినిధులు,అధికారులతో కలిసి బాధితులకు సాయం చేయాలని సురేష్ బాబు కోరారు.ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర కార్యదర్శి పాగోలు కుమార్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి గంధ్రపు రాకేష్,ఉద్యోగులు డాక్టర్ సైరా ఖారున్, మెరుగు నాగమల్లేశ్వరావు,వి.వసంత కుమారి,పి వై కుమార్,డి. శ్రీనివాసరావు, సౌజన్య, జ్యోతి,పి. స్వాతి ఇతర సచివాలయ సిబ్బంది, డి.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## రాయల్ ఎన్‌ఫీల్డ్ నుంచి ది 2024 క్లాసిక్ 350



**విజయవాడ మేజర్ న్యూస్ :** రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటార్ సైకిల్ కొత్త అవతారంలో విడుదల విడుదలవుతోంది. ది 2024 క్లాసిక్ 350 సగర్వంగా తన మూలాలకు కట్టుబడి ఉంటూ, యాక్సెసిబిలిటీని కాపాడుకుంటోంది. కొత్త 2024 క్లాసిక్ 350 అప్‌డేట్ చేసిన నూతన ఫీచర్‌లు, అబ్బురపరిచే కొత్త రంగులలో రూ. 1,99,500 ప్రారంభ ధరతో లభిస్తుంది. దేశ వ్యాప్తంగా బుకింగ్, టెస్ట్ రైడ్‌లు సెప్టెంబరు 1 నుంచి ప్రారంభమవుతాయి. హెరిటేజ్ (మద్రాస్ రెడ్, జోధ్‌పూర్ బ్లూ), హెరిటేజ్ ప్రీమియం (మెడాలియన్ కాంస్యం), సిగ్నల్స్ (కమాండో శాండ్), డార్క్ (గన్ గ్రే అండ్ స్టెల్త్ బ్లాక్), క్రోమ్ (ఎమరాల్డ్) – 2024 రాయల్ అనే ఐదు కొత్త వేరియంట్‌లలో, ఏడు ప్రకాశవంతమైన రంగుల్లో అందుబాటులోకి వచ్చింది.

## నాటు సారా అమ్ముతున్న వ్యక్తి అరెస్టు




**కృత్తివెన్ను సెప్టెంబర్ 2 మేజర్ న్యూస్ :** మండలంలోని చిన్న గొల్లపాలెం గ్రామంలో అమ్మడానికి సిద్ధంగా ఉన్న ఐదు లీటర్ల నాటు సారాను సోమవారం ఎస్సై ఏ పైడి బాబు తన సిబ్బందితో కలిసి దాడి చేసి పట్టుకున్నారు. చిన్న గొల్లపాలెం గ్రామానికి చెందిన గొల్ల వెంకటేశ్వరరావు అలియాస్ వెంకన్న ఇంటి వద్ద ఐదు లీటర్ల సారా అమ్మడానికి సిద్ధంగా ఉంచారు. సమాచారం అందుకున్న ఎస్సై దాడి చేసి నాటు సారాను సీజ్ చేయడం జరిగిందని అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపినట్లు తెలిపారు. ఎవరైనా నాటు సారా అమ్మిన తయారు చేసిన కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు.

**వినాయక చవితి ఉత్సవాలకు అనుమతులు తీసుకోండి**

మండలంలో జరిగే వినాయక చవితి ఉత్సవ పందిళ్లకు అనుమతులు తీసుకోవాలని ఎస్సై ఏ పైడి బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశానుసారం సింగిల్ విండో విధానంలో అనుమతులు ఇవ్వడం జరుగుతుందని ప్రతి ఒక్కరు గమనించి అనుమతులు తీసుకుని ఉత్సవాలను జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## విద్యుత్ షాక్‌తో మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి దాసరి ఆర్థిక సహాయం



**పెడన,మేజర్ న్యూస్ :** దురదృష్టవశాత్తు విద్యుత్ ఘాతానికి ఒరేయ్ ప్రాణాల విడిచిన జన సైనికుడు లక్ష్మీపురం వాస్తవ్యుడు సాన రాజు కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి భరోసాగా నిలిచి వారికి జనసేన ఎప్పుడు అండగా ఉంటుంది అని చెబుతూ 10,000 రూపాయలు నగదును ఆర్థిక సాయం గా అందించామని జనసేన సెంట్రల్ కో ఆంధ్ర కన్వీనర్ దాసరి సత్యనారాయణ తెలిపారు. ఈ మేరకు ఆమె కుటుంబాన్ని పరామర్శించి నగదును అందించారు. ఈ సందర్భంగా దాసరి మాట్లాడుతూ జనసేన పార్టీ జనసేన సైనికులకు మన జనసేన ని పవన్ కళ్యాణ్ ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## గన్నవరం విమానాశ్రయం ప్రయాణికులతో రద్దీ



**గన్నవరం, మేజర్ న్యూస్ :** గన్నవరం విమానాశ్రయం ప్రయాణికులతో కళకళలాడుతోంది. విజయవాడలో వరద నేపథ్యంలో బస్సులు, రైళ్లు రద్దయ్యాయి. ఈ క్రమంలో విమాన ప్రయాణం వైపు ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. కానీ విమానాలు, టికెట్లు లేక నిరుత్సాహానికి గురవుతున్నారు. బస్సులు, రైళ్లు లేక మధ్య తరగతి ప్రజలు ఆందోళన చెందుతున్నారు. తమ ప్రాంతాలకు ఎలా వెళ్లాలో తెలియట్లేదని పలువురు వాపోయారు. అధికారులు స్పందించి రవాణా సౌకర్యం మెరుగుపరచాలని కోరుతున్నారు.




## భారీ వర్షాలతో నీట మునిగిన వరి పొలాలు

**ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు**

**పామర్రు సెప్టెంబర్ 2 మేజర్ న్యూస్ :** గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు పామర్రు మండలంలోని గ్రామాల్లో వరి పొలాలు నీట మునిగాయి. వరి పైరు నీట మునిగి పొలాలు చెరువులను తలపిస్తున్నాయి. దీంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఎకరానికి సుమారు 15 వేల నుండి 20 వేల రూపాయల వరకు పెట్టుబడి పెట్టామని, నీరు వెంటనే తగ్గకపోయినట్లయితే పైరు ముంపుకు గురై పూర్తిగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు. గత ఏడు, ఎనిమిదిసంవత్సరాలుగా ఎన్నడూ లేనంత భారీ వర్షపాతం నమోదు కావడంతో పాటు ఎగువ నుండి కాలువలు, డ్రైన్లలో కూడా నీరు పూర్తిస్థాయిలో ప్రవహించడంతో పొలాల్లో నీరు తగ్గే పరిస్థితి కనిపించడం లేదని రైతులు పేర్కొంటున్నారు. అధికారులు స్పందించి తమ పొలాలలోని నీరు వెంటనే బయటకు పోయేలా తగు చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి



**ప్రజలకు ఎమ్మెల్యే కుమార్ రాజా పిలుపు**

**పామర్రు సెప్టెంబర్ 2 మేజర్ న్యూస్ :** అకాల వర్షం కారణంగా భారీగా చేరిన వర్షపు నీరుతో లోతట్టు ప్రాంతాలు జలమయమైన కారణంగా సీజనల్ వ్యాధులు పట్ల జాగ్రత్త వహించాలని పామర్రు శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వైద్య ఆరోగ్య సిబ్బందిని నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన కోరారు. ప్రకాశం బ్యారేజీ నుండి కృష్ణా నదికి వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో కృష్ణానది పరివాహక ప్రాంతాలైన తోట్లవలూరు, పమిడిముక్కల మండలాలలో ప్రజలు, పశువుల కాపర్లు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా లంక గ్రామాల ప్రజలు జాగ్రత్త వహించాలని ఐదు మండలాల ప్రజల కు అన్ని శాఖల అధికారులు నిత్యం అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా విజ్ఞప్తి చేశారు. అలాగే రేపు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినము సందర్భంగా ఫ్లెక్స్ లు ఏర్పాటు చేసేటప్పుడు ఎంతో జాగ్రత్త గా ఉండాలని కరెంటు స్తంభాలకు, కరెంటు వైర్లు ఉన్న ప్రదేశాలలో ఎంతో జాగ్రత్త వహించాలని ఎమ్మెల్యే కోరారు.

## కోగంటి బాబు ఆధ్వర్యంలో భోజనాల పంపిణీ



**నందిగామ, మేజర్ న్యూస్:** కొత్తపేట, గనిఆత్కూరు, కునికీన పాడు, చెవిటికల్లు గ్రామాలకు మండల అధ్యక్షుడు కోగంటి బాబు ఆధ్వ ర్యంలో కొన్ని వేల మందికి భోజనాలు పంపిణీ చేశారు.వరద బాధితుల భో జనార్థం వరద నీటిలో బిక్కుబిక్కుమంటూ తిండి తిప్పలు లేకుండా నిద్రా హారాలు మాని ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు.దీనితో వరద బాధి తులను ఆదుకోవడానికి కంచికచర్ల మండల అధ్యక్షుడు కోంగటి బాబు ఏటి పట్టి గ్రామ ప్రజలకు తన వంతుగా ఆహారాన్ని పంపిణీ చేస్తున్నారు.ముంపు గ్రామాల్లో పర్యటించిన కోగంటి బాబు ప్రజలందరికీ ధైర్యం చెప్పి, అన్ని విధాలుగా కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని కోగంటిబాబు భరోసా ఇచ్చారు.



# భారీ వర్షం.... నీటి మునిగిన వరి పొలాలు

## ప్రభుత్వం పంట పరిశీలన జరిపి ఆదుకోవాలని విజ్ఞప్తి




**కృత్తివెన్ను సెప్టెంబర్ 1 మేజర్ న్యూస్ :** భారీ వర్షాలతో వరి పొలాలు పూర్తిగా నీటి మునిగాయి. కృత్తివెన్ను మండలంలో సుమారు 5 వేల ఎకరాలు వరి సాగు చేస్తుండగా ప్రస్తుతం ఈ ఏడాది సుమారు 3 వేల ఎకరాల వరకు వరి సాగు చేపట్టడం జరిగిందని అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల రైతన్నలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇప్పటివరకు చాలీచాలని నీరుతో పంట వేసి కాపాడుకుంటూ వస్తే ఈ భారీ వర్షం వల్ల వరి పొలాలు పూర్తిగా నీటి మునిగిపోవడం రైతన్నలను తీవ్ర మనోవేదన గురిచేస్తుంది. ప్రకృతి వైపరీత్యాలకు పూర్తిగా నష్టపోయేది రైతు మాత్రమేనని వారు వాపోతున్నారు. అందరికీ అన్నం పెట్టాలంటే రైతు పంట పండించాల్సిందే. అన్నం పెట్టే రైతన్నకు కష్టం వస్తే ఆదుకునే వారే కరువయ్యారని రైతులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. ప్రతి ఏడాది ఎంతో ఆశతో నారుమడులు వేస్తే ప్రకృతి వైపరీత్యాలతో నష్టాలు లేకుండా పంట చేతికి రావడం కష్టంగా మారింది. ఇంత నష్టాలు చవి చూస్తూ కూడా రైతు మాత్రం పంట పైన ఆశ పోగొట్టుకోవడం లేదు. ఇప్పటికే రైతులు ఎకరాకు రూ.15 నుంచి రూ. 20 వేల వరకు పెట్టుబడులు పెట్టినట్లు చెబుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుల పంట నష్టాలను అంచనా వేసి త్వరితగతిన నష్టపరహారాన్ని అందించాలని వేడుకుంటున్నారు. దీనిపై వ్యవసాయ అధికారి ఎస్ జెన్నీ ని వివరణ కోరగా ప్రస్తుతం పంట పొలాలు నీటి మునిగి ఉన్నాయని డ్రైనేజీ అధికారులు నీటిని బయటకు మళ్ళించే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు తెలియజేస్తున్నామని ఉన్నతాధికారుల ఆదేశానుసారం రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

**మరుగు నీటి డ్రైనేజీలను బాగు చేయించండి**

నీట మునిగిన పొలాలను రైతు సంఘ నాయకులు పరిశీలన

మండలంలో నీటి మునిగిన పొలాలను రైతు సంఘం నాయకులు ఆదివారం పరిశీలించారు. ప్రకృతి వైపరీత్యాలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని రైతు సంఘం కృష్ణా జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా మురుగునీటి డ్రైనేజీలను బాగు చేయటం లేదని అందువల్ల అధిక వర్షం సమయంలో నీరు పొలాల్లోనే ఉండిపోవడంతో పొలాలు పాడైపోతున్నాయని వెంటనే ప్రభుత్వం మురుగు డ్రైనేజీలు బాగు చేయాలని డిమాండ్ చేశారు. అధికారులను పంపి దెబ్బతిన్న పొలాలను పరిశీలించి పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు వెంటనే నష్టపరిహారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బంటుమిల్లి మండల రైతు సంఘ కార్యదర్శి లంకదాసుల అజయ్ గౌస్, కృత్రిమ మండల రైతు సంఘం సీనియర్ నాయకులు పుప్పాల నరసింహారావు, గంటయ్య, పాశం రామ్మోహన్ రావు, కేతినేని సత్యనారాయణ, సుంకర నాగమల్లేశ్వరరావు, అర్జుంపూడి వీర రాఘవయ్య, తోట శ్రీనివాసరావు, తోకల వీరాంజనేయులు, తోట వెంకటేశ్వరరావు, విన్నకోట రాజారావు, బొండాడ బ్రహ్మయ్య, పోకల మహంకాళీ రావు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నందిగామకు నాలుగు వైపులా ముంచేత్తిన వరద నీరు

**విజయవాడ హైదరాబాద్ హైవేపై నీరు- వాహనాల నిలిపివేత**

**సోమవారం రాత్రికి హైవేపై పెద్ద వాహనాలకు అనుమతి**

**సహాయక చర్యలలో అధికారులు, కూటమి నాయకులు బిజీ బిజీ**

**నీట మునిగిన పంట పొలాలు**

**అధికారులను అప్రమత్తం చేసిన ఎమ్మెల్యే సౌమ్య**




**నందిగామ, సెప్టెంబర్ 2, మేజర్ న్యూస్:** అల్ప పీడనద్రోణితో గత 48 గంటలుగా భారీ వర్షాలకు నందిగామకు నాలుగు వైపుల వరద నీరు ముంచెత్తింది. నందిగామ మండలంలో నల్ల వాగు కూచి వాగు కు భారీ వరద నీరు చేరడం తో కాలేజీ పై ఉర్ధూతంగా పొంగి వరద నీరు ప్రవహిస్తుంది.నందిగామ చందర్లపాడు నందిగామ రామన్నపేట పలు గ్రామాల రాకపోకలు నిలిచిపో యాయి.. జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని నందిగామ మండలం దాములూరు కూడలి వద్ద వైరా –కట్లేరుకు భారీ గా వరద నీరు చేరడంతో కూడలి వైరా ఏటి నుండి దాములూరు మూడు కిలోమీటర్ల పరిధిలో దాదాపు 7 అడుగుల నుండి పది అడుగుల వరకు వరద నీరు పొంగి ప్రవహిస్తుంది.. దాములూరు కూడలి కొనతమాత్మకూరు, సోమవరం గ్రామాల ఆయకట్టు పొలాలు నీట మునిగాయి.. నందిగామ మండలంఏటి పట్టు పలు గ్రామాలు జలదిగ్బంధంలో మునిగాయి గత రెండు రోజులుగా గ్రామాల్లో కరెంటు లేక అంధకారంలో ప్రజలు బిక్కుబిక్కున అల్లాడుతూ ఇబ్బందులు పడుతున్నారు... కూడలి నుండి సోమవరం చెరువు కట్ట వరకు వరద నీరు భారీగా పరవళ్లు తొక్కుతూ పొంగి ప్రవహిస్తుంది.. నందిగామ మండలం దాములూరు కూడలి నుండి వీరులపాడు మండల గ్రామాల తోపాటు తెలంగాణ రాష్ట్రం గ్రామాలకు వైరా కట్టలేరు వృద్ధితికి భారీగా వరద నీరు చేరడంతో రాకపోకలు పూర్తిగా నిలచిపోయాయి... గత రెండు రోజులుగా వాతావరణ శాఖ సమాచారం మేరకునందిగామ మండలంలో 29 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు కాగా ఏగువన భారీ వర్షాలకు వాగులు, వంకలు మునేరు వైరా కట్టలేరుకు భారీగా వరదనీరు చేరి ఉగ్రరూపంతో పొంగి ప్రవహిస్తుంది..మండలంలోని అంబర్పేట ఐతవరం కేతవీరునిపాడు రుద్రవరం సోమవరం కొనతమాత్మకూరు దాములూరు కూడలి మాగల్లో పల్లగిరి పలు గ్రామాల్లో వందలాది ఎకరాలపంట పొలాలు నీట మునిగాయి.. పలు కాలనీలో వరద నీరు చేరడంతో చెరువులు తలపిస్తున్నాయి.ఆర్డిఓ. రవీంద్రరావు, తహసిల్దార్ నూతక్కి సురేష్ బాబు నియోజకవర్గం లోని వరద పరిస్థితిని పలు. గ్రామాలలో వరదలో చిక్కుకున్న సుమారు 50 పైన కుటుంబాల వారిని పడవల ద్వారా సురక్షితంగా ఒడ్డుకు తీసుకొచ్చారు.. వాళ్ళ కుటుంబాల వారిని పునరావాస కేంద్రాలకు పంపించి వారికి అక్కడ ఆహారం నీరు వైద్యం పలు సదుపాయాలు ఎప్పటికప్పుడు సిబ్బంది ద్వారా పర్యవేక్షణ చేస్తున్నారు.. భారీ వర్షాలకు మండలంలోనిప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అవసరమైతే తప్ప బయటకు రావద్దని తెలిపారు. గ్రామాలలో దిగువన ఉన్న ప్రజలు ముందుగా వరద చుట్టుముట్టే లోపు సురక్షితంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు.కలెక్టర్ సృజన ఉన్నతాధికారుల ఆదేశాలతో నందిగామ నియోజకవర్గంలోని పరిస్థితులను తెలుపుతూ రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, నేషనల్ హైవే, విద్యుత్, ఆర్డబ్ల్యూఎస్ శాఖల అధికారుల సమన్వ యంతో పరిస్థితులను చక్కబెడుతూ ప్రజలకు ఇబ్బందులు కలక్కుండా, ఎక్కడ అవాంఛనీయ సంఘటన జరగకుండా అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేస్తూ మీడియా సహాయ సహకారాలతోఎప్పటికప్పుడు ప్రత్యేక నిఘా, గ్రామాలలో పాలకులు ప్రజలద్వారా సమాచారాన్ని సేకరిస్తూ నిరంతరం అధికారులు పర్యవేక్షిస్తున్నారు. ఆర్డీవో రవీంద్రావు, ఎమ్మార్వో సురేష్, కమిషనర్ రమణ, సిఐ నాయుడు వరద ఉద్రితిని పర్యవేక్షిస్తున్నారు.



# మంగినపూడి సముద్ర తీరంలోని మత్స్యకారులతో సమావేశం





**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం రాత్రింబవళ్లు నిద్ర లేకుండా మేల్కొని మచిలీపట్నం నుండి 46 మర పడవలను విజయవాడకు పంపించారు. ఆదివారం రాత్రి జిల్లా కలెక్టర్ మచిలీపట్నం మండలంలోని మంగినపూడి సముద్ర తీరం వద్ద గల తాళ్లపాలెం గ్రామం వైఎస్ఆర్ కాలనీ చేరుకుని అక్కడి మత్స్యకారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విజయవాడ వరద నీటితో జలమయమైనదని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అక్కడికి వీలైనన్ని మర పడవలను పంపించి అక్కడి ప్రజలను ఆదుకోవలసి ఉందన్నారు. మత్స్యకారులందరూ సహకరించి మరపడవలు తీసుకుని విజయవాడకు వెళ్ళుటకు సహకరించాలని పడవల కోసం ప్రత్యేకంగా ట్రక్కులను ఏర్పాటు చేస్తామన్నారు. ప్రకృతి వైపరీత్యాలలో మత్స్యకారులు భాగస్వాములై ప్రాణ నష్టం జరగకుండా ప్రజలను కాపాడే బాధ్యత తీసుకోవాలన్నారు. అందులకు గ్రామ పెద్ద శ్రీధర్, పలువురు మత్యకారులు పడవలు ఏమైనా దెబ్బతింటే తమ జీవనాధారం కోల్పోతామని చెప్పడంతో వాటి స్థానంలో కొత్త పడవలు ఇప్పిస్తామని జిల్లా కలెక్టర్ హామీ ఇవ్వడంతో మత్యకారులందరూ తమ పడవలను విజయవాడ పంపేందుకు అంగీకారం తెలిపారు. ఆ ప్రకారం ప్రస్తుతం వారి వద్ద ఉన్న 89 మర పడవలను అందజేసేందుకు మత్స్యకారులు ముందుకు వచ్చారు. ఆ మర పడవలను విజయవాడకు పంపేందుకు అవసరమైన ట్రక్కులను వెంటనే సమకూర్చాలని రవాణాశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం 13 ట్రక్కులు సిద్ధంగా ఉన్నాయని, మరో 21 ట్రక్కులు గుడివాడ నుంచి తెప్పిస్తామని ఎంవీఐ శ్రీనివాసరావు కలెక్టర్ కు వివరించారు. ట్రక్కులలోకి మర పడవలను ఎక్కించేందుకు క్రేన్లను కూడా వెంటనే తెప్పించాలని కలెక్టర్ ఎంవీఐని ఆదేశించగా ప్రస్తుతం 3 క్రేన్లు సిద్ధంగా ఉన్నాయని వాటిని తెప్పిస్తామని ఎం వి ఐ చెప్పారు. ఇంకా క్రేన్లను తెప్పించాలని కలెక్టర్ ఎంవిఐకి సూచించారు. ఆ ప్రకారం అందుబాటులో వున్న 3 క్రేన్లు తెప్పించి మచిలీపట్నం మండలంలోని మంగినపూడి బీచ్ వద్ద పాకల సముద్రతీరంలో ఆగి ఉన్న మరపడవలను జిల్లా కలెక్టర్ దగ్గరుండి క్రేన్లతో 12 మర పడవలను పైకి ఎత్తించి ట్రక్కులలో ఉంచే ఏర్పాటు చేశారు. తదనంతరం మరో 3 క్రేన్లు కూడా తెప్పించి అన్ని క్రెన్ల ద్వారా మరో 20 మర పడవలను కూడా పైకి ఎత్తించి ట్రక్కులలో ఉంచి విజయవాడకు పంపించే ఏర్పాటు చేశారు. అంతకుముందు క్యాంపు బెల్ పేట, గిలకలదిండి నుండి 14 మర పడవలను ట్రక్కులలోకి క్రేన్ ల ద్వారా ఎక్కించి విజయవాడకు పంపించే ఏర్పాట్లు చేశారు. అంతేకాకుండా జిల్లాలో ఉయ్యూరుకు 12, గన్నవరంకు 3, పెనమలూరుకు 2, తొట్లవల్లూరుకు 8 కలిపి మొత్తం 25 పడవలను జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపించి అక్కడ సహాయక చర్యలు, ముంపు ప్రాంత ప్రజలను తరలించేందుకు పంపించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా మత్స్యశాఖ అధికారి చంద్రశేఖర్, డి.ఎస్.పి సుభాని, ఎఫ్ డి ఓ ప్రతిభ, జిల్లా దివ్యాంగుల సంఘం అధ్యక్షులు నరసింహ, పోలీస్ సిబ్బంది, పలువురు మత్స్యకారులు పాల్గొన్నారు.



## ఎలాంటి పరిస్థితి నైనా ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం సన్నద్ధంగా ఉంది

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ఎలాంటి పరిస్థితి నైనా ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం సన్నద్ధంగా ఉందని, అధైర్య పడవద్దని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ బాధితులకు భరోసా కల్పించారు. జిల్లా కలెక్టర్ సోమవారం జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ తో కలిసి పెనమలూరు మండలం పెద్దపులిపాక, యనమలకుదురు కరకట్ట మీద పర్యటించి వరద నీటిలో మునిగిన ప్రాంతాలు, ఇళ్ళు పరిశీలించారు. పెదపులిపాక గ్రామ పరిధిలో నీట మునిగిన ఎన్టీఆర్ కాలనీలో ఇంకా కొంతమంది లోపలే ఉన్నారని తెలుపగా, వారిని పడవల ద్వారా బయటకు తీసుకురావడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు, అధైర్య పడవద్దని కాలనీ వాసులకు కలెక్టర్ ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా వరద బాధితులు కలెక్టర్ ను కలిసి తమ సమస్యలు తెలియజేశారు. కట్టుబట్టలతో ఇల్లు వదిలి బయటకు రావలసిన పరిస్థితి ఏర్పడిందని, తమ పిల్లల పుస్తకాలు వరద నీటితో తడిచి పాడయ్యాయని, మరల పుస్తకాలు అందించాలని కోరారు. కొంతమంది తమ పిల్లల సర్టిఫికెట్లు కోల్పోయామని చెప్పారు. వరద తగ్గగానే జరిగిన నష్టం అంచనా వేసి ప్రభుత్వ ఆదేశాల మేరకు తగిన సహాయం అందించుటకు చర్యలు తీసుకుంటామన్నారు. వరదలకు ఇబ్బందులు పడుతున్న వారిని ఆదుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. పెదపులిపాకల గ్రామంలో మండల పరిషత్ స్కూల్లో వరద బాధితులకు ఏర్పాటుచేసిన సహాయపునరావాస కేంద్రాన్ని కలెక్టర్, జాయింట్ కలెక్టర్ సందర్శించి బాధితులతో మాట్లాడి వారికి అందిస్తున్న ఆహారం వసతులు గురించి ఆరా తీశారు. మెడికల్ క్యాంపు పరిశీలించారు. బాధితులకు ఇబ్బంది కలగకుండా చూడాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులకు సూచించారు. సర్పంచ్ గుంటూరు శ్రీనివాసరావు, ఉయ్యూరు ఆర్డిఓ డి రాజు, పెనమలూరు తాసిల్దారు గోపాల కృష్ణ, సంబంధిత అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

### ప్రతి ఎకరాకు రూ. 25 వేలు
## నష్టపరిహారం చెల్లించాలి



**గన్నవరం, సెప్టెంబర్ 2, మేజర్ న్యూస్ :** గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు మండలంలోని చేలు పూర్తిగా మునిగి పోయి రైతులు పూర్తిగా నష్టపోయారని, ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని సీపీయం గన్నవరం మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అనేకమంది రైతులు డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో తమ చేలన్నీ నీట మునిగిపోయినట్లు తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. రైతులు ఆరుగాలం శ్రమించి పంటలు వేసుకున్న రైతాంగానికి గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షం తీవ్ర-నష్టాన్ని కలిగించిందన్నారు. పంటచేలాన్ని చెరువులను తలపించే విధంగా ఉన్నాయని ఆవేదన వెలిబుచ్చారు. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో మురుగునీరు పారే సౌకర్యం లేకపోవడంతో ఇంత నష్టం చవిచూడాల్సి వచ్చిందనిపేర్కొన్నారు. ఇప్పటివరకు రైతులకు ఎకరానికి 16వేల వరకు ఖర్చుయిందని, రైతుల కష్టం నీటిపాలైందని తెలిపారు. డ్రైనేజీ వ్యవస్థ లోపం ఇంత నష్టానికి కారణం అని పేర్కొన్నారు. డ్రైనేజీ శాఖ అధికారుల నిర్లక్ష్యం రైతాంగం పాలిట శాపంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగం అంతరించిపోతున్న తరుణంలో ప్రకృతి వైపరీత్యాలు రైతాంగాన్ని మరింత కుంగదిస్తున్నాయ న్నారు. ఇలాంటి విపత్కర పరిణామాలు సంభవించినప్పుడు ప్రభుత్వాలు రైతాంగానికి వెన్నుదన్నుగా నిలవాలని, అప్పుడే రైతు కోలుకుంటాడని పేర్కొన్నారు. ప్రతి ఎకరాకు రూ 25 వేలు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వరి, మినుము, కూరగాయ రైతులను కూడా ఆదుకోవాలన్నారు.



## అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలి

### ఎప్పటికప్పుడు సహాయక చర్యలు చేపట్టాలి : జిల్లా కలెక్టర్

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** జిల్లాలో ప్రకాశం బ్యారేజీ నుండి కృష్ణా నదికి 7.7 లక్షల క్యూసెక్కుల వరదనీటి ప్రవాహం ఉందని అధికారులందరూ నిర్లక్ష్యం వహించక అప్రమత్తంగా ఉండాలని ఎప్పటికప్పుడు సహాయక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. ఆదివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో సమావేశమై వరదనీటి ప్రవాహం, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమీక్షించి పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రకాశం బ్యారేజీ నుండి కృష్ణా నది కాలువకు 7.7 లక్షల క్యూసెక్కుల వరద నీటి ప్రవాహం ఉందన్నారు. జిల్లాలో ఎక్కడా కూడా మంచినీటి చెరువులు గాని డ్రైనేజీ, పంట కాలువలకు గానీ గండిపడకుండా చూడాలని, పంట పొలాల్లోకి నీరు పోయి నష్టం జరగకుండా సంబంధిత అధికారులు, సిబ్బంది నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. మురికి కాలువల్లో ఉన్న పూడికలు, తూడు, గుర్రపు డెక్క యుద్ధ ప్రాతిపదికన తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. తద్వారా వరద నీటి ప్రవాహం సాఫీగా జరిగేలా చూడాలన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్లో డ్రెయిన్ ఈ ఈ విజయలక్ష్మి, జెడ్పిసిఈఓ ఆనంద్ కుమార్, డిఎస్ఓ పార్వతి, పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, సర్వే భూ రికార్డుల ఏడి మనీషా త్రిపాఠి, ఆర్ అండ్ బి ఈ ఈ శ్రీనివాసరావు, డ్రెయిన్ డి ఈ మురళి, నీటిపారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## కెయూలో వనమహోత్సవం



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** కృష్ణా విశ్వవిద్యాలయం ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమంకు శ్రీకారం చుట్టారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వణమహోత్సవం కార్యక్రమంలో భాగంగా సోమవారం రిజిస్ట్రార్ ఆచార్య కె శోభన్ బాబు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భముగా ఆచార్య కె శోభన్ బాబు మాట్లాడుతూ విశ్వవి ద్యాలయంలో పలు రకాల పండ్లు, పుల మొక్కలు నాటేందుకు కార్యాచరణ రూపొందించామన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు అటవీ శాఖ నుండి తీసుకొచ్చిన పదిహేను వందల మొక్కలను విశ్వవిద్యాలయ ఆవరణలో నా టేందుకు చర్యలు చేపట్టారు. బోధనేతర సిబ్బంది మొక్కలు నాటే కార్యక్ర మంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## వరద బాధితులకు మండవ పిచ్చయ్య ఆహారం



**నందిగామ, సెప్టెంబర్ 2, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆదేశానుసారం వరద బాధిత పునావస కేంద్రాలలో టిడిపి సీనియర్ నాయకులు మండవ పిచ్చయ్య సౌజన్యంతో బిర్యానీ, అల్పాహారం, వాటర్ బాటిల్స్ అందజేశారు.



బాబు జగజీవన్ హాల్, కుమార్ స్వామి కాలనీ, పాత బస్టాండ్, అంబారుపేట వై జంక్షన్‌లో ప్రయాణికులకు తదితర ఏరియాలలో బిర్యానీ, అల్పాహారం వాటర్ బాటిల్స్ అందజేశారు. పిచ్చయ్య సేవలకు పలువురు కొనియాడారు, ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కోవెలమూడి సురేష్ కుమార్, కొప్పాకుల శ్రీనివాసరావు,పంగా సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థి విద్యాభ్యాసం కొరకు ఆర్థిక సాయం

**పెడన మేజర్ న్యూస్ :** నిరుపేద కుటుంబంలో జన్మించిన ఒక విద్యార్థిని విద్యాభ్యాసం కొరకు ఆమె కుటుంబ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని కొంత నగదును ఆర్థిక సహాయంగా అందించామని మైత్రి ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. ఈ మేరకు గూడూరు మండలం కప్పలదొడ్డి గ్రామంలో చేనేత కుటుంబానికి చెందిన వార్త విశ్వనాథంకు చెందిన ఒక విద్యార్థినికి వారి ఇంటి వద్ద ఆర్థిక సహాయాన్ని అందించారు ఈ సందర్భంగా మైత్రిఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ కప్పలదొడ్డి గ్రామంలో నివాసం ఉంటున్న వార్త విశ్వనాథంకు నలుగురు పిల్లలు వారిలో మూడవ అమ్మాయి దేవీ భువనేశ్వరి చదువు మీద ఆసక్తితో నందమూరు వాసవీ కళాశాలలో మూడవ సంవత్సరం ఈ సి ఈ డిప్లొమా చదువుతూ అందులో భాగంగా భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్‌లో మచిలీపట్నంలో ఇండస్ట్రియల్ ట్రెనింగ్ కోసం ఆరునెల కార్యక్రమంలో భాగంగా మూడు నెలలు ఆర్థిక ఇబ్బందులు పడుతూ నెట్టుకొచ్చారు. కానీ ఇప్పుడు కప్పలదొడ్డి నుండి నిమ్మలూరు ట్రెనింగ్‌కు వెళ్ళిరావడానికి కనీసం రోజుకు రూ.100ల ఖర్చు అవుతోందని ఆఖర్చులు భరించే పరిస్థితి లేక పోవడంతో మైత్రి ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించామన్నారు. ఈ సమాచారాన్ని పెడన ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన లైబ్రరియన్ పేరిశెట్టి నాగరవి ద్వారా మచిలీపట్నం మైత్రీ ఫౌండేషన్ వారిని సంప్రదించగా వారు పెద్దమనసుతో విద్యార్థినికి మూడు నెలలకు కావలసిన ఆర్థిక సాయం ఈరోజు రూ.9,000ల రూపాయల చెక్కు రూపంలో అందించామన్నారు. ఈ కార్యక్రమంలో మైత్రీ ఫౌండేషన్ కార్యదర్శి దైవపు రాధాకృష్ణ, పిచ్చుక నిరంజనరావు, రిలాక్స్ ప్రసాద్, లైఫ్ స్టైల్ అనిల్, బసవ,బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల లైబ్రరీసైన్స్ అధ్యాపకులు పేరిశెట్టి నాగరవి,కలనేత కార్మిక సంఘం అధ్యక్షుడు బూసం లోకనాధరావు,ధనపతి, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## వరద ప్రాంతాలలో జనసేన నాయకుల పర్యటన



**నందిగామ, సెప్టెంబరు 2, మేజర్ న్యూస్ :** బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలు వలన ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గంలోని వాగులు వంకలు పొంగిపొర్లి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తుఫాను ప్రభావిత ప్రాంతాలైన కంచికచర్ల మండలం పరిటాల ప్రధాన రహదారి, చెవిటికల్లు, బత్తినపాడు, కునికినపాడు గ్రామాలు,, కంచల, కీసర, గండేపల్లి, ఐతవరం ప్రాంతాలను పర్యటించి అక్కడి అధికారులను కలిసి ఎటువంటి రక్షణ చర్యలు చేపడుతున్నారని, లోతట్టు ప్రాంతాల ప్రజలకు పునరావస కేంద్రాలను ఏర్పాటు ఎక్కడ చేశారని వారితో చర్చించి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే చర్యలను చేపట్టాలని వారికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణా జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ, ఉపాధ్యక్షులు బొలియా శెట్టి శ్రీకాంత్, నందిగామ జనసేన పార్టీ సమన్వయకర్త తంబళ్ళపల్లి రమాదేవి, జిల్లా ప్రోగ్రాం కమిటీ కోఆర్డినేటర్ తోట ఓంకార్, కంచికచర్ల మండల అధ్యక్షుడు నాయిని సతీష్, కునికినపాడు సర్పంచ్ బండారుపల్లి సత్యనారాయణ,కంచికచర్ల నాయకులు దేవి రెడ్డి శ్రీనివాసులు, పరిటాల గ్రామ అధ్యక్షులు కొమ్మ నరేష్, పురమ కాలేశ్వరరావు, జనసేన నాయకులు, జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాలను పరిశీలన



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** గత రెండు రోజులుగా విస్తారంగా కురిసిన వర్షాల నేపథ్యంలో డాక్టర్ కే నాగేంద్ర ప్రిన్సిపల్ సైంటిస్ట్ ఎఎస్ఆర్ మచిలీపట్నం డాక్టర్ పి శ్రీలత ప్రోగ్రాం కోఆర్డినేటర్ కెవికె ఘంటసాల డాక్టర్ కే లహరి సైంటిస్ట్ ఘంటసాల రైతులతో కలిసి పంట పొలాలను పరిశీలించారు. అధిక వర్షాలు అనంతరం తీసుకోవాల్సిన చర్యలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డిహారిక, వ్యవసాయ సహాయకురాలు ఏ దీపిక, ఉపసర్పంచ్ కాటన్ నాంచారయ్య, కేసన రమేష్, రైతులు పాల్గొన్నారు.

# వృక్షాన్ని మనం కాపాడితే వృక్షం మనల్ని కాపాడుతుంది





**పెడన మేజర్ న్యూస్ :** వృక్షో రక్షతి రక్షితః అని వృక్షాలను మనం కాపాడితే భవిష్యత్తు కాలంలో అవి మనల్ని కాపాడుతాయని జనసేన ఆంధ్ర కో కన్వీనర్ దాసరి సత్యనారాయణ అన్నారు. ఈ మేరకు ఆయన జనసేన పార్టీ అధినేత పిలుపుమేరకు మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని మండల పరిధి బల్లిపర్రు గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దాసరి మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా నియోజకవర్గం లో ఉన్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించాలని జన సైనికులను కోరారు. గత ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి సభలు నిర్వహిస్తే దారి పొడవుతున్న ఉన్నటువంటి మహా వృక్షాలను నరికి వేశారని ఒక వృక్షాన్ని నరికితే ఒక మనిషి ప్రాణం తీసినట్లేనని అటువంటి కార్యక్రమాలు వైసిపి ప్రభుత్వం హయాంలో జరిగాయని ఎద్దేవా చేశారు. జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రాష్ట్రంలో గ్రీన్ ఆంధ్ర లో భాగంగా పెడన నియోజవర్గంలో సుమారు 5 వేల మొక్కలను పంపిణీ చేశామన్నారు. ఈ మొక్కల పంపిణీ కార్యక్రమంలో జనసైనికులు ప్రత్యేకమైన టీ షర్టు ధరించి ప్లకార్డులు చేతపుని మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మొక్కలు పంపిణీ చేయడమే కాకుండా ప్రతి మొక్కను ఒక మహా వృక్షం అయ్యేవరకు సంరక్షిస్తామని తెలిపారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితులు ప్రజలకు ఆక్సిజన్ కరువైందని మొక్కలు పెంపకం ద్వారా ప్రజలకు స్వచ్ఛమైన ఆక్సిజన్ అందుతుందని భవిష్యత్ తరానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో తమ అధినేత చేసే ప్రతి పనికి పెడననియోజకవర్గంలో కార్యరూపం దాలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కార్యకర్తలు జనసైనికులు తదితరులు ఉన్నారు.

## కృష్ణా నది వరద పరిస్థితిని సమీక్షించిన కలెక్టర్



**పామర్రు సెప్టెంబర్ 2 మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సోమవారం పామర్రు నియోజకవర్గ పరిధిలోని తోట్లవల్లూరు తాసిల్దార్ కార్యాలయం సందర్శించి కృష్ణానది వరద పరిస్థితి, మండలంలో తీసుకుంటున్న సహాయ పునరావాస కార్యక్రమాలు గురించి అధికారులతో సమీక్షించారు. జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ లంక గ్రామాల నుండి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, సహాయ కార్యక్రమాలు ఇప్పటికే పర్యవేక్షిస్తున్నారు. పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా సహాయ కార్యక్రమాల్లో బాధితులకు ఆసరాగా పాల్గొంటూ, స్థానిక నాయకులతో కలసి జిల్లా కలెక్టర్ ను కలిసి, నియోజకవర్గంలో వరద పరిస్థితి, సహాయ కార్యక్రమాలు కలెక్టర్కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండలంలో ముఖ్యంగా లంక గ్రామాలలో వరద పరిస్థితి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఎంతమందిని సహాయ పునరావాస కేంద్రాలకు తరలించారు, వారికి అందిస్తున్న ఆహారం, మంచినీరు, వసతుల గురించి ఆరా తీశారు. పునరావాస కేంద్రాలలో బాధితులకు నాణ్యమైన ఆహారం అందించాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, బాధితులకు ఇబ్బంది లేకుండా ఫ్యాన్లు, దోమల మ్యాట్లు పంపిణీ చేయాలని కలెక్టర్ సూచించారు. లంక గ్రామాల నుండి అందరిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. ఈ సమావేశంలో డిపిఓ నాగేశ్వర నాయక్, తాసిల్దారు కుసుమకుమారి, తదితరులు పాల్గొన్నారు.

## ముంపు నిర్వాసితులకు భోజన సదుపాయాలు



**పెనుగంచిప్రోలు, మేజర్‌న్యూస్ :** భారీ వరదలకు ముంపుకు గురైన పెనుగంచిప్రోలు గ్రామంలోని డౌన్ సెంటర్ రెండవ వార్డు సత్రం సెంటర్ మూడు నాలుగు వార్డుల్లో, తూర్పు బజార్ ఐదవ వార్డు అలానే 6 7 వార్డులలో ముంపు ప్రాంత నిర్వాసితులకు పెనుగంచిప్రోలు గ్రామ సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి మాజీ నెడ్ కాఫ్ చైర్మన్ వేల్పుల రవికుమార్ జగ్గయ్యపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు సామినేని ఉదయభాను ఆదేశాలతో సోమవారం ఉదయం సాయంత్రం ముంపు ప్రాంత నిర్వాసితులకు భోజన సదుపాయాలను సమకూర్చారు ఈ సందర్భంగా సర్పంచ్ దంపతులు వార్డుల్లో ముంపు ప్రాంత నిర్వాసితులను వీధి వీధినా తిరిగి వారికి భరోసా కల్పించి మేమున్నామంటూ ధైర్యం చెప్పారు



## వరద ప్రాంతాలలో పర్యటించిన తహసీల్దార్ సురేష్

**నందిగామ, ఆగస్టు 31, మేజర్ న్యూస్ :** అధికంగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని తహసిల్దార్ సురేష్ తెలియజేశారు. సోమవారం వరద ప్రాంతాల్లో రెవెన్యూ సిబ్బంది పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ మండలంలో జోరున వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి- వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్న నేపథ్యంలో ప్రజలు తమ ప్రయాణాలను రద్దు చేసుకోవాలి.అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి సహాయ చర్యలను పర్యవేక్షించాలి అని అధికారులను ఆదేశించారు వరద ముంపు, బలహీనంగా ఉన్న ఇండ్ల నుంచి సంబంధిత ప్రజలను సమీప పునరావాస కేంద్రాలకు తరలించి తగిన సౌకర్యాలు కల్పించాలి అని అధికారులకు తెలియజేశారు.లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి అని అధికారులను ఆదేశించారు. ఎటువంటి అవంచానియా సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవలసినదిగా తెలియజేశారు.- ప్రజలు ఎటువంటి ఇబ్బంది ఉన్న సంబంధిత తహసీల్దార్ కార్యలయంలో తెలియపరచగలరు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రేణుకుమారి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి కార్యక్రమం కృష్ణాజిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పట్టాభి భవనంలో నిర్వహించారు. వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మచిలీపట్నం నగర కాంగ్రెస్ అధ్యక్షులు అబ్దుల్ మతీన్ మాట్లాడుతూ వైయస్సార్ పాలన హయాం స్వర్ణయుగమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను అణువణువునా జీర్ణించుకున్న వైయస్సార్ జీవితాంతం ఆ సిద్ధాంతాలకే కట్టుబడి ఉన్నారన్నారు. లౌకిక వాదానికి సెక్యులరిజానికి వైయస్సార్ రూపం అన్నారు. చివరిదాకా రాహుల్ గాంధీ ని ప్రధాని చేయాలని కోరేవారన్నారు. అనేక ప్రజాహిత కార్యక్రమాలతో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం నగర కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్దుల్ మతీన్, మహిళ నాయకురాలు నల్లబోలు కుమారి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొడమంచలి చంద్రశేఖర్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు పేరుశెట్టి నాగరాజు, జిల్లా సీనియర్ నాయకులు కల్లేపల్లి సుబ్బారావు, శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

# వరదకు ఎదురీది....







(మొదటిపేజీ తరువాయి)

కొట్టుకుపోయిందని కన్నీరుమున్నీరవుతున్న ఆ బతుకుల్లో ఆమె మాటలు భరోసా నింపాయి. భయం లేదు... మేమున్నామన్న ఆ భరోసా.. కృష్ణమ్మ కడలిలో చిక్కుకున్న బాధితులకు ఆపన్నహస్తమైంది. మహామహులు సైతం వరద ఉధృతిని చూసి బెంబేలెత్తిపోయినా ఆమె వెరవ లేదు. మొక్కవోని ధైర్యంతో... బోటు మీద వెళ్లి వరదలో చిక్కుకున్న వారినిని కృష్ణమ్మ ఒడ్డుకు చేర్చారు. ఇదీ పామర్రు, పెనమలూరులో రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖామాత్యుల ఎస్.సవితమ్మ పర్య టన దృశ్యాలు. గతంలో ఎన్నడూ లేనంతగా కురిసిన భారీ వర్షాలు, ఎగువ నుంచి వస్తున్న వరద ఉధృతితో కృష్ణమ్మ ఉగ్రరూపం దాల్చింది. ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో కొన్ని ప్రాంతాలను కృష్ణమ్మ ముంచేసింది. గంటల వ్యవధిలో విజయవాడ, కృష్ణా నదీపరివాహక ప్రాంతాల్లో తాము కట్టుకున్న కలల సౌధాలు, భవనాలు వరద నీటి లో చిక్కుకున్నాయి. వేలాది మంది కృష్ణమ్మ వరద ఉధృతి లో చిక్కుకున్నారు. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు నాయుడు రేయింబవళ్లు రెండ్రోజుల నుంచి విజయవాడ కలెక్టరేట్ నుంచి సమీక్షలు నిర్వహిస్తూ... వరద బాధితు లను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి దిశా నిర్దేశం చేస్తున్నారు. పునరావాసా కేంద్రాలను ఏర్పాటుచేసి, బాధితులకు భోజనం, వసతి సౌకర్యం కల్పించారు. ము ఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచనల మేరకు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత పెనమలూరు, పామర్రు ప్రాంతాల్లోని వరద ప్రాంతాల్లో పర్యటించారు. రామలింగేశ్వర్ నగర్, తాడిగడపలో మున్సిపాల్టీలో వడ్డేర కాలనీ, హెచ్పీ గ్యాస్ గోడౌన్ కాలనీ, మాదు తిరుపతిరావునగర్ తదితర ప్రాంతాల్లో నడుం లోతుల్లో నీటిలో పర్యటించారు. వరద బాధితులకు బిస్కట్లు, రొట్టెలు పంపిణీ చేశారు. చంద్రబాబు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వరద ఉధృతి పెరిగే ప్రమాదముందని తక్షణమే ఇళ్లు ఖాళీ చేయాలని కోరారు. ప్రభుత్వం పునరావాసా కేంద్రాలు ఏర్పాటు చేసింద, భోజన, వసతి సౌకర్యా లు కల్పించిందని, వరదలు తగ్గే వరక అక్కడ ఉండాలని వరద బాధితులకు మంత్రి సవిత కోరారు.

**వరదకు ఎదురీది...వరద బాధితులకు ఒడ్డుకు చేర్చి**

కేవలం పర్యటనలు, ఓదార్పు మాటలతో సరిపెట్టకుండా మంత్రి సవిత రంగంలోకి దిగారు. ఉధృతంగా ప్రవహి స్తున్న వరదలో చిక్కుకున్న బాధితులను రక్షించడానికి స్వయంగా బోటులో వెళ్లి ఒడ్డుకు చేర్చారు. తాడిగడపలో పర్యటన అనంతరం అక్కడి నుంచి పెనమలూరులోని వరద ప్రాంతాల్లో మంత్రి సవిత పర్యటించారు. మంత్రిని చూసిన గణపతినగర్, శ్రీనగర్ కాలనీలోని ప్రజలు రక్షిం చాలంటూ కేకలు వేశారు. తొలుత శ్రీనగర్ కాలనీలో కాలనీ వాసులతో పాటు బాలింత, రెండు నెలల పసికందు కూడా వరద నీటిలో చిక్కుకున్నట్లు తెలిసిన మంత్రి సవిత... ఎన్డీఆర్ ఎఫ్ సిబ్బందితో మాట్లాడారు. వారు ఏర్పాటు చేసిన బోటులో స్వయంగా మంత్రి సైతం శ్రీనగర్ కాలనీలో పర్యటించారు. బోటులోనే ఇంటింటికీ వెళ్లి మంత్రి పాలు ప్యాకెట్లు అందజేశారు. చిన్నారులను, మహిళలను తాను ఎక్కిన బోటులోనే ఒడ్డుకు చేర్చారు. అక్కడి నుంచి గణపతి నగర్ చేరుకున్న మంత్రి..అక్కడ కూడా ఎన్డీఆర్ ఎఫ్ సిబ్బంది ఏర్పాటు చేసిన బోటులో వెళ్లి వరద బాధితులకు ఒడ్డుకు చేర్చారు. తిరుగు ప యనంలో ఎమ్మెల్యే బోడె ప్రసాద్ కలిసి పెనమలూరు లోని వరద ప్రాంతాల్లో భారీ పడవపై పర్యటించి, వరద బాధితులను పెద్ద సంఖ్యలో ఒడ్డుకు చేర్చారు.

**చంద్రబాబు ఉన్నారు భయమెుద్దు**

వరద బాధితులను ఆదుకోడానికి సీఎం చంద్రబాబు నాయుడు రేయింబవళ్లు కృషి చేస్తున్నారని మంత్రి సవిత తెలిపారు. పామర్రులోని వల్లూరుపాలెం, తొట్లవల్లూరు జెడ్పీ హైస్కూళ్లో ఏర్పాటు చేసిన పునరా వాసా కేంద్రాలను ఎమ్మెల్యే వర్ల కుమార రాజాతో కలిసి మంత్రి సందర్శించారు. కన్నీటి పర్యాంతమైన బాధితులను మంత్రి ఓదార్చారు. 'ఏం భయపడాల్సిన అవసరంలేదని, సీఎం చంద్రబాబు మిమ్మల్ని ఆదుకోడానికి అహర్నిశలు కృషి చేస్తున్నారని, ముందు ప్రాణ నష్టం కలుగుకుండా చర్యలు తీసుకున్నా మని, రాబోయే రోజుల్లో ఆస్తి నష్టాల ను అంచనా వేసి, నష్టపరిహారం కూడా చెల్లిస్తామని' మంత్రి తెలిపారు. రైతులను అన్ని విధాల ఆదుకుంటా మని భరోసా ఇచ్చారు. పునరావాసా కేంద్రాల్లో రెండ్రో జులు సేద తీరాలని, సొంత గ్రామాలకు తప్పనిసరిగా తరలిస్తామని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే కుమార రాజా మాట్లాడుతూ, మంత్ర సవితను చంద్రబాబు పంపారని, భయపడాల్సిన పనిలేదని అన్నారు. తాను కూడా 24 గంటలూ మీతోనే ఉంటానని, ఏ కష్టమెుచ్చినా ఆదుకోడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు.

**బాధితుల కోసం 24 గంటలూ పనిచేద్దాం...**

పామర్రులోని వల్లూరుపాలెం, తొట్లవల్లూరు జెడ్పీ హైస్కూళ్లో ఏర్పాటు చేసిన పునరావాసా కేంద్రాలను పరిశీలించిన మంత్రి సవిత...అక్కడున్న వైద్య సిబ్బందితోనూ, అంగన్వాడీ కార్యకర్తలతోనూ మాట్లా డారు. బాధితులకు అండగా ఉండాల్సిన సమయం వచ్చిందన్నారు. సీఎం చంద్రబాబు రెండు రోజుల నుంచి నిద్రాహారాలు మాని పనిచేస్తున్నారన్నారు. వైద్య సిబ్బంది, అంగన్వాడీలు కూడా చంద్రబాబు బాటలో నడుస్తూ, వరద బాధితులకు మెరుగైన సేవలు అందించాలని మంత్రి కోరారు. మానవతా దృక్పథంతో వ్యవహరిస్తూ...బాధితుల్లో మనో ధైర్యాన్ని కల్పించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉన్నారు. వైద్య శిబిరాల్లో అందుబాటులో ఉంచిన మందులను పరిశీలించారు.

**రైతులకు అండగా ఉంటాం**

అనంతరం తొట్లవల్లూరులో తనను కలిసిన విలేకరులతో మంత్రి సవిత మాట్లాడారు. వరద బాధితుల కోసం రేయింబవళ్లు కృషి చేస్తున్నామన్నారు. పునరావాసా కేంద్రాలను ఏర్పాటు చేశామని, భోజనంతో పాటు వసతి సౌకర్యాలను ఆయా కేంద్రాల్లో ఏర్పాటు చేశామన్నారు. పునరావాసా కేంద్రాల్లో వైద్య శిబి రాలను ఏర్పాటు చేశామన్నారు. వరదలు తగ్గగానే పంట నష్టాలతో ఆస్తి నష్టం లెక్కిస్తామన్నారు. బాధితులందరికీ న్యాయం చేయాలనే దృక్పథంతో సీఎం చంద్రబాబు ముందుకు సాగుతున్నారన్నారు. రైతులకు న్యాయం జరిగేలా పంట నష్టం వివరాలు అంచనా వేస్తామన్నారు. మంత్రి పర్యటనలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు ఉన్నారు.

# బాధ్యత గల ముఖ్యమంత్రి



- పనిమంతుడికి పరదాలు.. బారిగేట్లు అవసరం లేదు.
- ప్రజలకు మంచి చేయాలనే మనస్సు ఉంటే చాలు.
- విజయవాడ చేరుకున్న మంత్రులు... ఒక్కో మంత్రికి ఒక్కో బాధ్యత
- ఐఏఎస్ లకు ప్రత్యేక విధులు...ప్రజల నుంచి విరాళాలు
- స్వచ్ఛంధంగా ముందుకు వస్తున్న పారిశ్రామిక వేత్తలు
- 24 గంటలూ విధుల్లోనే ఉద్యోగులు, అధికారులు

**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** ప్రజలకు మంచి చేయాలనే మనస్సు ఉండేవారికి అడ్డంలులేవీ ఉండవు. పనిమంతుడికి పరదాలు, బారిగేట్లు అవసరం లేదు. వయస్సుతో అసలు సంబంధం లేనేలేదు. హుదూద్ తుపాను సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇరవై నాలుగు గంటలూ పని చేసి ఆ విపత్తు నుంచి ప్రజలను కాపాడారు. ఒకటి రెండు రోజుల్లోనే నీరు, విద్యుత్ సరఫరాలను అందుబాటులోకి తీసుకువచ్చారు. మౌలిక సదుపాయాలను కొద్ది రోజుల్లో ప్రజలకు సమకూర్చారు. అదే రీతిలో విజయవాడ ప్రజలను కాపాడేందుకు చంద్రబాబు పనిచేస్తున్నారు. కలెక్టర్ కార్యాలయాన్ని కేంద్రంగా చేసుకున్నారు. 74 ఏళ్ళ వయస్సులోనూ వరద ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. అర్ధరాత్రి అపరాత్రి అనే తేడా లేకుండా వరధ ప్రాంతాల్లోని పరిస్థితులను పరిశీలిస్తున్నారు. సహాయ చర్యలు అందుబాటులోకి తీసుకువస్తున్నారు. ఒకవైపున సహాయ చర్యలు చేపడుతూనే మరోవైపు కేంద్రంతో సంప్రదింపులు జరుపుతున్నారు. అవసరమైన సహాయాన్ని పొందుతున్నారు. రోజు రోజుకీ పెరుగుతున్న వరద కారణంగా ప్రకాశం బ్యారేజ్ పరిస్థితి ఆందోళన కరంగా తయారౌతోంది. బ్యారేజ్ పటిష్టతకు భంగం కలగకుండా ఇరిగేషన్ అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నారు. 2009 అంతకు పూర్వం వరద వచ్చిన సమయంలో ప్రకాశం బ్యారేజ్ వద్ద వరదను నియంత్రించిన అధికారుల సూచనలు తీసుకుంటున్నారు. ఆ అధికారులను విజయవాడకు హుటాహుటిన రప్పిస్తున్నారు. ఇక ఈయన్ని ఎవరు ఏం అనలేరు. తప్పు పట్టే వారు లేరు. కేవలం ఈయనను అనాలి అంటే వ్యక్తి పై ద్వేషం, సమాజం పట్ల బాధ్యత లేని వారు మాత్రమే ఈయన గురించి తప్పుగా మాట్లాడతారు.

**ఫలించిన బాబు ప్రయత్నాలు**

వరద సహాయక చర్యలను ముమ్మరం చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదివారం రెండుసార్లు ప్రధాని మోది, హోమ్ మంత్రి అమిత్ షాతోపాటు పలువురు అధికారులతో సంప్రదింపులు జరిపారు. ఆయన ప్రయత్నాలు ఫలించడంతో విజయవాడకు పవర్ బోట్స్ చేరుకున్నాయి. వాటి ద్వారానే సింగ్ నగర్ ముంపు ప్రాంతాల్లో ఆహారం పంపిణీ చేస్తున్నారు. పెద్ద ఎత్తున బోట్స్ రావడంతో ఇళ్లనుంచి బాధితులను బయటకు తెచ్చే పనులు వేగవంతం అయ్యాయి. పునరావాస కేంద్రాలకు వెళ్లే వాళ్లకు దుస్తులు కూడా పంపిణీ చేస్తున్నారు. పాల ప్యాకెట్లు, ఆహారం, నీళ్ల బాటిల్స్ అందిస్తున్నారు. ప్రైవేటు హోటల్స్, దుర్గగుడి, అక్షయపాత్రల ద్వారా ఆహారాన్ని ప్రభుత్వం సమకూ రుస్తుంది. అన్నక్యాంటీన్ల వద్దనే ఫుడ్ ప్యాకేట్లు అందుబాటులో ఉంచుతోంది. కేంద్రం నుంచి ప్రత్యేకంగా 10 ఎన్డీఆర్ఎఫ్ బృందాలు వచ్చాయి. తమిళ నాడు, పంజాబ్, ఒడిశా రాష్ట్రల నుంచి ఎన్డీఆర్ఎఫ్ బృందాలు వచ్చాయి. పవర్ బోట్లు, రెస్క్యూ పరికరాలతో ఈ బృందాలు ఉండటంతో ఎంతటి విపత్కర పరిస్థితినైనా నిముషాల్లోనే పరిష్కరిస్తున్నారు. వాయుమార్గం ద్వారా సహాయక చర్యలు అందించేందుకు విజయవాడకు 5 హెల్త్కాప్టర్లు పంపుతున్నామని కేంద్రం సమాచారం ఇచ్చింది.

**ఆందోళనకరంగా ప్రకాశం బ్యారేజ**

ప్రకాశం బ్యారేజ్ వద్ద ప్రభుత్వం రెండవ ప్రమాద హెచ్చరిక ప్రకటించింది. బ్యారేజ్ వద్ద ప్రస్తుత ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 11,39,351 క్యూసెక్కులు ఉంది. ఇది పెరిగితే బ్యారేజ్ పటిష్టతకు భంగం కలిగే ప్రమాధం ఉండటంతో సాగునీటి శాఖ నిపుణుల పర్యవేక్షణలో వరద నియంత్రణ కొనసాగుతోంది.

**వైద్య సదుపాయాలు :** వరద నీటి కారణంగా అంటువ్యాధులు ప్రబలకుండా, ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు 14 మెడికల్ రిలీఫ్ క్యాంపులను ఏర్పాటు చేసింది. అత్యవసర మందుల కిట్ల పంపిణీకి ఏర్పాట్లు చేసింది. మెడికల్ రిలీఫ్ క్యాంపుల్లో 24 గంటలూ వైద్య సేవలందించేందుకు డాక్టర్లు, సిబ్బంది అందుబాటులో ఉంచారు. అన్ని రకాలుగా మందులను అందుబాటులో ఉంచింది. దివీస్ వంటి సంస్థలు మందులను ఉచితంగా అందిస్తున్నాయి.అత్యవసర మందుల కిట్లో ఆరు రకాల మందులతో పాటు ఎలా వాడాలన్న వివరాలతో కరపత్రాల పంపిణీ చేస్తున్నారు.

**వ్యవసాయ, పశు, మత్స్యశాఖలు అప్రమత్తం**

వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్య శాఖల అధికారులు అత్యవసర సమావే శాన్ని నిర్వహించి రాష్ట్ర వ్యాప్తంగా 175 వెటర్నరీ అంబులెన్స్ లను అందు బాటులోకి తీసుకువచ్చారు. వరద ముంపు ప్రాంతాల్లో జంతు వైద్య శిబిరాల ద్వారా పశువులకు వైద్య సేవలు అందిస్తున్నారు. 163 బోట్లతో 187 మంది మత్స్యకారులను ముంపు ప్రాంతాల నుంచి కాపాడారు. కృష్ణా నదీ పరివాహక ప్రాంతాల్లో రైతులను వ్యవసాయ శాఖ అప్రమత్తం చేసింది. కృష్ణా, గుంటూరు, బాపట్ల, ఎన్టీఆర్ జిల్లాల్లో పంట నష్టం అధికంగా ఉన్నట్లు ప్రాథమిక అంచనా చేశారు. రైతులను వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లకుండా అప్రమత్తం చేశారు.

**మంత్రులకు ప్రత్యేక విధులు**

నియోకవర్గాల్లో ఉన్న మంత్రులను విజయవాడకు హుటాహుటిన రప్పించారు. ఒకో మంత్రికి ఒకో బాధ్యత అప్పగించారు. అదే విధంగా ఐఏఎస్ అధికారులకు విధులను కేటాయించారు. కొంత మంది ఐఏఎస్ లకు వారికి ఆసక్తి ఉన్న విభాగాలను అప్పగించి ప్రజలకు మంచిగా, సకాలంలో సేవలు అందించే ప్రయత్నాలు చేస్తున్నారు.

# వరద బాధితులకు అండగా ఎమ్మార్పీఎస్









## ఆహార పంపిణీ, సహాయం చేస్తూ సేవాకార్యక్రమాలు

## సొంత ఖర్చులతో సేవాకార్యక్రమాలు చేపట్టిన ఎంఆర్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేరెల్లి ఎలీషా మాదిగ

**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** మహా జననేత మంద కృష్ణ మాదిగ నాయకత్వం, ఎంఆర్పీఎస్ ఆధ్వర్యంలో వరద బాధితులకు అండగా నిలిచే విధంగా ఆహార పంపిణీ, పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎంఆర్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేరెల్లి ఎలీషా మాదిగ అన్నారు. సొంత ఖర్చులతో వరద బాధితులకు ఆహారం పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ కృష్ణలంక కరకట్ట ప్రాంత ప్రజలు గత రెండు రోజులుగా వారి గృహాలు నీట మునిగి ఉండటం వల్ల పలు ఇబ్బందులు పడుతున్నారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఇక్కడ స్థానిక యువకులతో సహాయక కార్యక్రమాలు, ఆహారం పంపిణీ చేస్తూ అండగా నిలిచారన్నారు. గత ప్రభుత్వ హయాంలో 125 కోట్ల వ్యయంతో 2వ ఫేజ్ రిటైనింగ్ వాల్ నిర్మించిందని, ఆ నిర్మాణంలో లోపాల వల్ల చిన్న వరద వచ్చిన కరకట్ట క్రింద ఉన్న గృహాలు ముంపుకి గురవుతున్నాయన్నారు. ప్రభుత్వం త్వరిత దశన స్పందించి వాల్ మరమ్మతు పనులు చేపట్టి ముంపుకు గురవుతున్న కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. అలాగే ముంపుకు గురైన, పూర్తిగా కూలిపోయిన ఇళ్లను గుర్తించి వారికి జరిగిన నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వం వారికి నష్టపరిహారాన్ని అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామని, బుడమేరు ముంపుతో సముద్రాన్ని తలపిస్తున్న సింగ్ నగర్ మరి కొన్ని ప్రాంతాలకు యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు అందించాలని కోరుతున్నామన్నారు.

మొగల్రాజపురంలో కొండ చరియలు విరిగిపడి, పలుచోట్ల వరదలలో చిక్కుకొని మృతి చెందిన వారికి, వారి కుటుంబ సభ్యులకు మందకృష్ణ మాదిగ తరపున ఎమ్మార్పీఎస్ నాయకత్వం ప్రగాఢ సంతాపం తెలుపుతుందన్నారు. మొగల్రాజపురంలో కొండ చరియలు విరిగిపడి మృతి చెందిన వారికి 5 లక్షల పరిహారం ఇవ్వడం సరికాదని, మృతి చెందిన ఒక్కొక్కరికి 25 లక్షలు, గాయపడిన వారికి 5 లక్షలు చొప్పున పరిహారం అందించాలన్నారు. గుడ్లవల్లేరు బాలికల హాస్టల్ వాష్ రూమ్ లో హిడెన్ కెమెరాలా వివాదంపై సమగ్ర విచారం జరిపించి ఆ చర్యకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకొని సమాజంలో మహిళలకు భద్రత కల్పించే విధంగా ప్రభుత్వమే వారికి ధైర్యాన్ని చేకూర్చాలని ఎంఆర్పీఎస్ ఆంధ్రప్రదేశ్ తరపున కోరుతున్నామన్నారు.

రాణిగారి తోట, తారక రామానగర్‌లో ఎంఆర్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేరెళ్ళి ఎలీషా మాదిగ, ముఖ్య నాయకత్వం వరద ముంపుకు గురై నీట మునిగిన గృహాలను పర్యవేక్షించి ఆ కుటుంబ సభ్యుల ఇబ్బందులను అడిగి తెలుసుకుని ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని వారికి ఆహారం, త్రాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ తూర్పు నియోజకవర్గం కో ఇన్చార్జి వేల్పుల సురేష్, వేల్పుల సౌరి, పాత కోటీ బాబురావు, కూచిపూడి



రాజేష్, రెడపొంగు ప్రేమ్ కుమార్, వేల్పుల విజయ్, రెడపొంగు మధు, చింతా బుచ్చిబాబు, వేల్పుల గురవయ్య, వెంకటేశ్వరరావు, వేల్పుల ప్రదీప్, ఇరుగు రాజేష్, చిత్రాల రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



# 22వ డివిజన్‌లో వైఎస్సార్ వర్ధంతి







**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** ప్రియతమ నేత వైఎస్.రాజశేఖర్ రెడ్డి 15 వ వర్ధంతి సందర్భగా దేవినేని అవినాష్ సారథ్యంలో స్థానిక 22వ డివిజన్ మలేరియా హాస్పటల్ సెంటర్ లో పెద్దాయనకు 22వ డివిజన్ కార్పొరేటర్ తాటిపర్తి కొండారెడ్డి ఘన నివాళి అర్పించి, పండ్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కొండారెడ్డి మాట్లాడుతూ ప్రజల కష్టాలను తీర్చి, సంక్షేమమే రెండు కళ్ళుగా పాలించి, ప్రజల కోసమే బతికి .. ప్రగతి కోసమే నాయకుడన్నారు. ఎంత మంది నాయకులు వచ్చి.. వెళ్లినా వైఎస్సార్ లేని లోటు ఎప్పటికీ తీర్చలేనిదన్నారు. ఆ మహనీయుడి గుండె ఆగిన రోజు ఆ వార్త విని కొన్ని వందల మంది ప్రజల గుండెలు ఆగాయని, భౌతికంగా మన మధ్య లేకపోయినా.. ప్రజల గుండెల్లో ఎప్పటికి జీవించే ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ఆర్సిపి నాయకులకు కార్యకర్తలకు నా పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# కొట్టుకుపోయిన రోడ్డుకు మరమ్మత్తులు



**కృత్తివెన్ను సెప్టెంబర్ 2 మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పడతడిక పంచాయతీ దండు దారి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి భారీ వర్షాలకు కొట్టుకుపోవడంతో గ్రామస్తులు స్థానిక శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై స్పందించిన కాగిత అధికారులకు రోడ్డు మరమ్మత్తులు చేయించాలని ఆదేశించడంతో సోమవారం రెవెన్యూ అధికారులు పనులను చేపట్టారు. జెసిబితో రోడ్డు త్రవ్వి తూములు ఏర్పాటు చేసినట్లు తాహసిల్దార్ కెజిఎన్ సోమేశ్వరరావు, ఎంపీడీవో తెలిపారు. అధిక వర్షాలు వచ్చినప్పుడు ఆటుపోట్లకు సముద్రపు నీరు గ్రామంలోకి వెళ్లి రోడ్లు కొట్టుకుపోవడం నీరు నిలచిపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు గురయ్యారు. నీరు బయటకు వెళ్లేందుకు ఆస్కారం లేకపోవడంతో రోడ్డు కొట్టుకుపోతుందని తూములు ఏర్పాటు చేయడం వల్ల నీరు బయటకు వెళ్లేందుకు మార్గం ఏర్పడిందని అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో పడతడిక తెలుగుదేశం పార్టీ గ్రామ కన్వీనర్ పాలపర్తి ప్రకాష్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని వెంటనే స్పందించి అధికారులను పంపించి సమస్యను పరిష్కరించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ శశి కుమార్, విఆర్ఓ బాలస్వామి సెక్రటరీ చిరంజీవి, నాయకులు పాక ఏసుబాబు, బోర్ర మురళి, నాగరాజు, కాటూరి శ్రీనివాసరావు, పాలపర్తి ధామస్, బస్వాని భరణి తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడలో హెల్ప్ లైన్ నంబర్లు

**విజయవాడ, మేజర్ న్యూస్ :** వరద ఉధృతితో నీట మునిగిన విజయవాడలో బాధితుల కోసం ప్రభుత్వం హెల్ప్ లైన్ నంబర్లు అందుబాటులోకి తెచ్చింది 8181960909, 0866-2424172, 0866-2575833, 18004256029 నంబర్లకు ఫోన్ చేసి తమ సమస్యలు తెలియజేయవచ్చని ప్రభుత్వం తెలిపింది. అటు వరద బాధితుల కోసం కృష్ణా జిల్లా వ్యాప్తంగా 81 పునరావాస శిబిరాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. వరద ప్రాంతాల్లో కొన్నిచోట్ల డ్రోన్ ద్వారా ఆహారం పంపిణీ చేస్తున్నారు.

## మల్లవోలులో ఘనంగా డిప్యూటీ సీఎం పుట్టినరోజు




**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** గూడూరు మండలం మల్లవోలు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా మల్లవోలు హైస్కూల్లో మొక్కలు నాటారు. అనంతరం ప్రజలకు మొక్కలు ఉచితంగా పంపిణీ చేశారు. మల్లవోలు సెంటర్లో కేకు కోసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేనతెలుగుదేశం, బిజెపి నాయకులు కార్యకర్తలు సానుభూతిపరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999